RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం ၊ 3 ၊ ఆగస్టు ၊ 2026

## సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో ఘనంగా మైసమ్మ తల్లి బోనాలు





కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

సింగరేణి మెయిన్ హాస్పిటల్ ఆవరణలోని శ్రీశ్రీశ్రీ మైసమ్మ తల్లి ఆలయంలో ఆదివారం బోనాల మహోత్సవాన్ని తొలిసారిగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల కిరణ్ రాజ్‌కుమార్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు. సింగరేణి మెయిన్ హాస్పిటల్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించగా, ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో కళకళలాడింది. శ్రీశ్రీశ్రీ మైసమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మాలతి, డాక్టర్ శేషగిరిరావు, వరప్రసాద్ (డీజీఎంపర్సనల్), పి. మాధవ నాయక్, రేణుక, అనంతలక్ష్మి, కె.వి. ప్రకాష్, లింగమూర్తి, బి. సురేందర్, జె చందు, రామ్ శంకర్ తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.అనంతరం విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాదం (భోజన విందు) ఏర్పాటు చేసి, కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

## 10న జైల్ భరోను విజయవంతం చేయాలి: రైతు సంఘం




సుజాతనగర్ (తెలంగాణ వాణి)

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి బచ్చలకూర శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రైతు సంఘం సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 5న చింతలపూడి సత్యం భవన్‌లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని కోరారు. రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు, విత్తనాలు విద్యుత్ ప్రైవేటీకరణను రద్దు చేయాలని, కనీస మద్దతు ధర కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వీర్ల రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గండమాల భాస్కరరావు,సిఐటియు మండల నాయకులు నర్రా శివరామకృష్ణ, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు, సిఐటియు నాయకులు చింతల శ్రీను , రైతు సంఘం మండల నాయకులు భూక్యా శంకర్, బాలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా క్రికెట్ పోటీలు అడ్వకేట్స్ ఏ జట్టు ఘన విజయం





కొత్తగూడెం (తెలంగాణ వాణి)

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్, కొత్తగూడెం ఆధ్వర్యంలో ఆదివారం రుద్రంపూర్‌లోని పాల లచ్చమ్మ గ్రౌండ్‌లో న్యాయమూర్తులు, న్యాయవాదుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా నిర్వహించారు.మ్యాచ్ ప్రారంభానికి ముందు ప్రధాన జిల్లా న్యాయమూర్తి జి. ప్రేమలత టాస్ నిర్వహించి మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం ఇరు జట్ల క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని ఆకాంక్షించారు.ఈ మ్యాచ్‌లో అడ్వకేట్స్ ఏ జట్టు, జ్యుడీషియల్ జట్టుపై 38 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మ్యాచ్ మొత్తం ఉత్కంఠభరితంగా సాగగా, ఇరు జట్ల క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రేక్షకులను అలరించారు. మ్యాచ్ అనంతరం ప్రధాన జిల్లా న్యాయమూర్తి జి. ప్రేమలత విజేత అడ్వకేట్స్ ఏ జట్టును అభినందించారు. న్యాయవ్యవస్థన్యాయవాదుల మధ్య స్నేహభావం, పరస్పర సహకారం, ఐక్యతను పెంపొందించడంలో ఇటువంటి క్రీడా కార్యక్రమాలు దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. కిరణ్ కుమార్ ముదల్కర్, ప్రధాన కార్యదర్శి జి. మహేష్, క్రీడా & సాంస్కృతిక కార్యదర్శి బానోత్ దేవదాస్, జాయింట్ సెక్రటరీ గడదాసు నాగరాజు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీ రవికుమార్ గారు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీ వినయ్ కుమార్ గారు, సీనియర్ న్యాయవాదులు బేగం మాధవరావు, అనుబోలు రాంప్రసాద్, రమేష్ కుమార్ మక్కడ్, శివారెడ్డి, పప్పుల ప్రసాద్, వి. సుధాకర్, కె. నవీన్ తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. న్యాయమూర్తులు, న్యాయశాఖ సిబ్బంది, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి: సీపీఐ




పాల్వంచ (తెలంగాణ వాణి)

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. పాల్వంచలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆగస్టు 6 నుంచి 12 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తామని, పాల్వంచ మండలంలో ఆగస్టు 8న రంగాపురం నుంచి చంద్రాలగూడెం వరకు యాత్ర ఉంటుందని తెలిపారు. సెప్టెంబర్ 1న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రైతులకు సాగునీరు, పోడు పట్టాలు, నిర్వాసితులకు పరిహారం, నిరుపేదలకు ఇళ్లు, ఉద్యోగాల భర్తీ, కాంట్రాక్టు ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, చెన్నయ్య, వేములపల్లి శ్రీనివాసరావు, కొంగర అప్పారావు, రంజిత్, ఆవుల సతీష్, సర్పంచులు కురసం రాములు, బానోత్ రవి కుమార్, నిషా రాణి, సరస్వతి, మజ్జా కృష్ణవేణి, నిట్ట అమృతరావు, ఉండ్రాతి రవి, వాజ్జ వాసు, బోళ్ల ఉపేందర్ రెడ్డి, ఎస్.కె. కాసిం, సున్నం బాబురావు, అవినాష్, ఇరుకులపాటి సుధాకర్, కుంజ రాందాస్, లవుడియా చందులాల్, సఫావట్ వెంకటరమణ, మేక రాంబాబు, ఎడవల్లి కృష్ణ, అలెం సమ్మయ్య, వజ్జ వెంకన్న, పూనం మల్లయ్య, జాలె బాబు, జరుపుల మోహన్‌రావు, బాదావత్ శ్రీను, రాంబాబు, జరుపుల కిషన్, భూక్య రమేష్, జక్కుల లింగేశ్వర్, లచ్చిరాం, మహంకాళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ పాల పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం

- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్





వైరా, ఆగస్టు 2 (తెలంగాణ వాణి)

వైరా పట్టణంలోని ద్వారక నగర్‌లో ద్వారక నగర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన శ్రీ కృష్ణ పాల పోచమ్మ తల్లి బోనాల పండుగ భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ద్వారక నగర్ యూత్ సభ్యులు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ బోనాలు, డప్పు వాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, ఖమ్మం జిల్లా డాక్టర్ సెల్స్ అధ్యక్షుడు కాపా మురళీకృష్ణ, 18 వ వార్డు కౌన్సిలర్ గోరింట్ల సులోచన, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ విగ్నేష్ నాయక్ ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీలం చంద్రశేఖర్ రెడ్డి, వైరా టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు, వైరా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ పుల్లయ్య, ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, 14 వ వార్డు కౌన్సిలర్ ధీరావత్ వెంకటేశ్వర్లు,ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం, డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, గోరంట్ల పిచ్చారావు ,కర్నాటి హనుమంతరావు, తెల్లూరి వీరయ్య ,కంభంపాటి సత్యనారాయణ, బొడ్డు కృష్ణయ్య, దేవరకొండ శీను, , ఒకటో వార్డు అధ్యక్షుడు బుడిగి వెంకన్న, తోటకూర శ్రీకాంత్, ఉయ్యూరు నాగేశ్వరావు, నిర్వహణ కమిటీ సభ్యులు తోటకూర గోపి ,తోటకూర వీరబాబు ,ఏదునూరు శీను, వాడపల్లి రామారావు, చీమల రాకేష్ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏరియా జిఎంతో ఐఎన్టియుసి నాయకుల భేటీ

- సమస్యల పరిష్కారానికి సహకరించాలని వినతి



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్. వెంకటరమణను ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఆదివారం జిఎం కార్యాలయంలో నూతన జిఎం వెంకటరమణను కలిసిన ఐఎన్టియుసి నాయకులు శాలువా, పూలబొకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎండి రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో ఉన్న సమస్యలు, ముఖ్యంగా జనరల్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సింగరేణి సంస్థలో జరిగే పలు కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా, ఉత్పత్తి, ఉత్పాదకతలలో కొత్తగూడెం ఏరియాను ముందు వరుసలో నిలిపేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లికి డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉద్యోగులను తిరిగి కొత్తగూడెంకు తీసుకురావాలని, వివిధ డిపార్ట్‌మెంట్లలోని సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులతో ఐఆర్ రిలేషన్‌షిప్ కొనసాగిస్తూ ఉద్యోగులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మనుగూరు డిప్ సైడ్ కోల్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని జిఎం కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో భారీ సంఖ్యలో పాల్గొన్న ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, డిఎల్‌ఆర్ కార్మికులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వరరావు, సెంట్రల్ నాయకులు జీదుల రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, ఎం. కొమురయ్య, పోశం శ్రీనివాస్, భీముడు, బ్రాంచ్ కార్యదర్శి కాసర్ల సమ్మయ్య, మెంగని అశోక్, ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య, గోపు కుమారస్వామి, ఎం.డి. సత్తార్ పాషా, ఈ. మోహన్ రెడ్డి, కే. నటరాజ్, డి. శంకర్ బాబు, సిహెచ్. సాగర్, ఎం. మల్లికార్జునరావు, అసిస్టెంట్ సెక్రటరీలు భరత్, భాను కమల్, బొద్దుల రవీందర్, నాయకులు జల్లి కిరణ్, లగ్గాల అజయ్, ఎండి సవీర్, బొజ్జ వెంకటస్వామి, ఎస్.డి. యాకుబుద్దిన్, రాజశేఖర్, కలవల శ్రీనివాస్, వై. శంకరావు, సాయి ఓవర్మెన్, దుర్గా సింగ్, కే. నాగేశ్వరరావు, ఎస్.కె. గులాం గౌస్, జయరాజ్, ఖాజా పాషా, నర్సింగం, సీతారాం, చందులాల్, కే. కుమార్, వల్లాల సాంబశివరావు, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ సింగ్, రాజేంద్రప్రసాద్, సముద్రాల శ్రీనివాస్, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎండి మజీద్, బత్తిని రాజశేఖర్, రంగినేని వెంకటేశ్వర్లు, వినోద్ భున్, భూక్య బాబు, బాలు, రమేష్ బాబు, ఉమర్, కిషోర్, అరవింద్, అశోక్, విజయ్ కుమార్, కే. నరసింహారావు, నజీర్, ఓదెలు, రవికాంత్, శ్రీకాంత్ శర్మ, నరేష్, వెంకటేశ్వరరావు, గౌస్, వాల్సన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామ హృదయ కలశ పూజలు



పాల్వంచ (తెలంగాణ వాణి)

పాత పాల్వంచలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు కందాల ఆనందకుమారాచార్యులు పూజలు నిర్వహించగా, అనంతరం విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ నూతన ఈఓ విజయలక్ష్మిని కార్పొరేటర్ విమలాదేవి శాలువా, పూలబొకేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ చెరుకూరి భాగ్యలక్ష్మి, పావని నాగరాజు, కిలారి సుజాత, కంచర్ల విమల, పుల్లారెడ్డి తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఫార్మసిస్ట్, టి&ఎస్ గ్రేడ్-డి పోస్టులకు రాత పరీక్ష



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

సింగరేణిలో ఫార్మసిస్ట్, టి&ఎస్ గ్రేడ్-డి విభాగాల్లోని 19 ఖాళీల భర్తీకి ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు. 203 మందికి హాల్ టికెట్లు జారీ చేయగా, 196 మంది పరీక్షకు హాజరయ్యారు. సీసీ కెమెరాల నిఘా, విజిలెన్స్ పర్యవేక్షణలో పరీక్ష ప్రశాంతంగా జరిగింది. నియామకాలు పూర్తిగా మెరిట్ ఆధారంగానే జరుగుతాయని, దళారులను నమ్మి ఎవరూ మోసపోవద్దని అధికారులు సూచించారు. పరీక్ష ఫలితాలను సింగరేణి అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ప్రధాన కార్యాలయ నోటీస్ బోర్డులో వెల్లడిస్తామని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణ, పరిశీలనలో ఏజిఎం(పర్సనల్) పి. వేణుగోపాలరావు, పర్సనల్ మేనేజర్ బి. సమ్మయ్య, డివై.పిఎం డి. నాగేశ్వరరావు, విజిలెన్స్ ఆఫీసర్లు కే. రామకృష్ణ, ఎం.డి. హాషీం పాషా, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారదతో పాటు ఇతర అధికారులు, విజిలెన్స్ , సెక్యూరిటీ సిబ్బంది, రిక్రూట్‌మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తే పోరాటం: సీఐటీయూ




కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

కాంట్రాక్ట్, ఫిక్స్డ్ టర్మ్, నాన్ రెగ్యులర్ కార్మికుల జీవితాలతో చెలగాటమాడితే సహించబోమని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి. మధు హెచ్చరించారు. సీఐటీయూ కార్యాలయంలో జరిగిన జిల్లా మహాసభలో ఆయన మాట్లాడుతూ కార్మికులందరికీ కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, కార్మికులకు నష్టదాయకమైన జీవోలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవి, సహాయ కార్యదర్శి కే సత్య, భూక్య రమేష్ ,మాతంగి రాజేష్, నాయకులు పాషా, అల్లి నాగయ్య, శివ,గోపాల్, నాగేశ్వర రావు, సతీష్, బత్తుల గోపాలరావు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం । 3 । ఆగస్టు । 2026

# నాలుగు మండలాల క్రికెట్ పోటీల్లో తల్లాడ ప్రథమ బహుమతి

## - మెడికల్ సూపరిటెండెంట్ దశరథ్ నాయక్‌కు ఘన సన్మానం





**తల్లాడ, ఆగస్టు 2 (తెలంగాణ వాణి) :**
ఖమ్మంలో జరిగిన నాలుగు మండలాల క్రికెట్ పోటీల్లో తల్లాడ సత్తా సాటి ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ఆదివారం ఖమ్మంలో కారేపల్లి, కామేపల్లి, ఏన్కూరు, తల్లాడ మండలాల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన తల్లాడ క్రీడాకారులు ప్రథమ స్థానాన్ని సాధించారు. ద్వితీయ స్థానాన్ని ఏన్కూర్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు కోదాడ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ దశరథ్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు. ఓడినవారు నిరాశ పడకుండా మరలా రాణించాలని సూచించారు. అనంతరం ఆయనను ఇరుజట్ల క్రీడాకారులు శాలువాలతో సన్మానించి సత్కరించారు. తల్లాడ క్రీడాకారులను పడగలూరు సురేష్ తీసుకెళ్లి దగ్గరుండి పర్యవేక్షించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల, నుంచి,రాము,ధన,శ్రీకాంత్, సూర్య,రంగ నాగి,రవి, సందీపు, రమేష్,ఉపేందర్,క్రీడాకారులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ సన్నాహాక సమావేశం



**అశ్వారావుపేట ఆగస్టు 2 (తెలంగాణ వాణి)**
అశ్వారావుపేట రింగ్ రోడ్డు సెం టర్ వద్ద ఏర్పాటుచేసిన స్వర్గీ య వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ ఏర్పాటల్లో భా గంగా ఆదివారం పట్టణంలోని సాయిరంగా ఫంక్షన్ హాల్ వద్ద మండల మున్నూరు కాపు సం ఘం నాయకులు సమావేశమ య్యారు. ఈసందర్భంగా మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు మాట్లాడుతూ ఈనె ల 16వ తేదీన వంగవీటి మోహా నరంగా విగ్రహా ఆవిష్కరణకు రంగంసిద్ధంచేసామన్నారు వం గవీటి రాధా చేతుల మీదుగా ఆవిష్కరణ చేసేందుకుగాను ఆయనను కలవనున్నట్లు స్ప ష్టం చేశారు. వీరితోపాటు తెలం గాణ రాష్ట్ర నాయకులు పెద్దల ను ఆహ్వానించి ఆవిష్కరణకు సిద్ధమవుతున్నామని తెలిపా రు. ఈకార్యక్రమంలో ఉపాధ్యా యుల సూర్య ప్రకాష్ రావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, కుడుముల రంగారావు, తిరు మల శెట్టి అప్పారావు, కట్ట శ్రీనివాసరావు, పసుపులేటి, లక్కి నేని వెంకటరమణ, ఫణింద్ర, ఉ పేంద్ర, చిన్నంశెట్టి సురేష్, స్నేహి త్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎల్‌సీఐఎల్‌లో పదోన్నతి పొందిన నాగ శేషుకు ఘన సన్మానం

## కొయ్యగూడెం ఓపెన్‌కాస్ట్ సింగరేణి సిబ్బంది అభినందనలు

## స్నేహితుల దినోత్సవ వేళ శుభాకాంక్షలు



**టేకులపల్లి:తెలంగాణవాణి,ఆగస్టు2**
కొయగూడెం ఓపెన్‌కాస్ట్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న నాగ శేషు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌ఎల్‌సీఐఎల్ (నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ లో పదోన్నతితో నియమితు లవడంతో సింగరేణి అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పూలమాలలు, శాలువాతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఇంజనీర్ చెన్నయ్య మాట్లాడుతూ, నాగ శేషు కృషి, అంకిత భావానికి తగిన గుర్తింపుగా ఈ పదోన్నతి లభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో ఇంజనీర్‌గా అవకాశం దక్కడం గొప్ప విజయమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్నేహితుల దినోత్సవం సందర్భంగా తోటి ఇంజనీర్లు అశోక్, పీఈ చిన్నయ్యతో పాటు సింగరేణి సిబ్బంది నాగ శేషుకు కంకణం కట్టి శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో పీఈ చిన్నయ్య, ఇంజనీర్లు అశోక్, రాము, ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్లు భూక్య నాగేశ్వరరావు, రమణ, సత్యనారాయణ,కొంగర వెంకటే శ్వర్లు, బాసు, సూదుగు నరసింహారెడ్డి, నాగేశ్వరరావు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎంయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం

## 30 మంది జర్నలిస్టులకు సభ్యత్వ రసీదులు అందజేత

## యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు





**అశ్వారావుపేట ఆగస్టు 2 (తెలంగాణ వాణి)**
అశ్వారావుపేట పట్టణంలో ఆదివారం తెలంగాణ జర్నలి స్ట్స్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) రాష్ట్ర యూని యన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా న్ని భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఉదయరాఘవేంద్ర అ శ్వారావుపేట నియోజక వర్గ అధ్యక్షుడు నూనె హనుమంత రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాక ర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్టేట్ ఈసీ, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా కోశాధికారి ఏ ఎం. కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్ మాట్లాడుతూ టీజేఎంయూ రాష్ట్ర యూనియ న్ స్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ సేవలను వివరించారు. అలాగే యూనియన్ అను బంధ సంస్థ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్సఆఫ్ ఇండి యా (ఎన్ యూ జే ఐ) లక్ష్యాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. అనం తరం స్టేట్ ఈసీ, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్ చే తుల మీదుగా 24 మంది జర్న లిస్టులకు సభ్యత్వ రసీదులు అందజేశారు. జర్నలిస్టులు ఎ దుర్కొంటున్న సమస్యలు, వా రిపై నమోద వుతున్న కేసుల విషయంలో యూనియన్ ఎల్ల ప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సభ్యులకు 24 గం టలూ, వారంలో ఏడు రోజులూ యూనియన్ నాయకత్వం అందుబాటులో ఉంటుందని చెప్పా రు. అశ్వారావుపేట నియోజక వర్గం,మండల స్థాయిలో పదవు లు చేపట్టే సభ్యులకు పూర్తి స హకారం అందిస్తామని హామీ ఇ చ్చారుత్వరలో అశ్వారావు పేట నియోజకవర్గంలో భారీ స్థాయి లో సభ్యత్వ నమోదు కార్యక్రమంతో పాటు నియోజకవర్గ కమిటీ ఏర్పాటు కోసం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశానికి రాష్ట్రజిల్లా నా యకులు హాజరవుతారని తెలి పారు. నియోజకవర్గంలోని జర్న లిస్టులుమండల స్థాయి రిపోర్టర్లుసభ్యత్వాలుతీసుకుని యూ నియన్ బలోపేతానికి కృషి చేయాలని,కొత్త సభ్యుల ను చేర్చి జర్నలిస్టుల సంక్షేమానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా స్టాఫర్లు, అశ్వారావుపేట నియోజకవ ర్గానికి చెందిన జర్నలిస్టులు, మండల స్థాయి రిపోర్టర్లు యూనియన్ సభ్యులు నార్లపాటి సుబ్బారావు పెనుగొండ సత్య నారాయణ.ఎం రవికు మార్. కేసుపాక నరసింహారావు. యు హరి బ్రహ్మానందం. టి శివ శంక ర్. జల్లిపల్లి దేవరాజు. ఏ శ్రీనివా స్ ముళ్లగిరి రమేష్. తడకమ ళ్ళ చంద్రశేఖర్. టీ మధు ప్రశాం త్. రాయల పోలయ్య. షేక్ అ బ్బాస్. బి రాముఎస్ రాజశేఖ ర్. మడకం వెంకన్న బాబు ఎస్కే గని. నార్లపాటి సోమేశ్వరావు. కొండ అరుణ్ కుమార్ ఎం విజ య్. కే దుర్గారావు తదితరులుపెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు.

# 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిరసన దినంగా పాటిద్దాం

## తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి జోగా గోవర్ధన్



**టేకులపల్లి:తెలంగాణవాణి,ఆగస్టు2**
ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిరసన దినంగా పాటిద్దాం అని తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి జోవా గోవర్ధన్ అన్నారు. ఆదివారం తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కర పత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి జోగా గోవర్ధన్ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల పరిరక్షణ, భూ హక్కులు, రిజర్వేషన్లు, భాషా గుర్తింపు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గిరిజన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుని న్యాయం చేయాలని కోరారు. ఎస్టీలు సాగు చేస్తున్న లావణి,సీలింగ్,పోడు భూములకు శాశ్వత హక్కులతో పట్టాలు మంజూరు చేయడం,రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తుడుం దెబ్బ మండల సహాయ కార్యదర్శి వట్టం నాగేంద్ర ,నాగయ్య ,శేకర్,జోగా వంశీ తదితరులు పాల్గొన్నారు. గిరిజనుల హక్కుల సాధన కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి నిరంతరంకృషిచేస్తామని నాయకులు తెలిపారు.

# గిరి బిడ్డల విద్యలో మరో విప్లవాత్మక అడుగు.. ఉద్దీపకం3తో పోటీ ప్రపంచానికి సిద్ధం

## మంత్రి పొంగులేటి చేతుల మీదుగా ఆవిష్కరణ

## త్వరలో అన్ని పాఠశాలలకు పంపిణీ

## ఐటిడిఏ పీఓ బి. రాహుల్ దూరదృష్టికి

## విద్యావేత్తల ప్రశంసలు



**భద్రాచలం, 02 ఆగస్టు (తెలంగాణ వాణి):**
గిరిజన విద్యార్థులను జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో భద్రాచలం ఐటిడిఏ రూపొందించిన ఉద్దీపకం3 ప్రత్యేక సాధన పుస్తకాలు గిరిజన విద్యారంగంలో మరో కీలక మైలురాయిగా నిలవనున్నాయి. ఇప్పటికే విజయవంతమైన ఉద్దీపకం1, ఉద్దీపకం2 కార్యక్రమాల కొనసాగింపుగా రూపొందించిన ఈ వర్క్‌బుక్‌లు విద్యార్థుల్లో ఇంగ్లీష్, గణితం, తార్కిక ఆలోచన, వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించేలా రూపొందించారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఐఏఎస్ బి. రాహుల్ దూరదృష్టితో రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా గిరిజన విద్యార్థులు నవోదయ, గురుకులం, సైనిక్ స్కూల్, కేంద్రీయ విద్యాలయాలు వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల ప్రవేశ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవకాశం కల్పించనున్నారు. ఇప్పటికే అమలులో ఉన్న ఉద్దీపకం1, 2 వర్క్‌బుక్‌లతో విద్యార్థుల అభ్యాస ఫలితాలు గణనీయంగా మెరుగుపడగా, వర్క్‌బుక్ నిర్వహణలో సుమారు 95 శాతం మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాలతో గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం పెరగడంతో, గత ఏడాదితో పోలిస్తే ఈ విద్యాసంవత్సరంలో అదనంగా 600 మంది విద్యార్థులు చేరినట్లు వెల్లడించారు.

**ఉద్దీపకం3 ముఖ్యాంశాలు:**
తెలుగు, ఇంగ్లీష్, గణితంలో ప్రత్యేక సాధన. ఇంగ్లీష్ వ్యాకరణం, కమ్యూనికేషన్ నైపుణ్యాలపై దృష్టి. తార్కిక ఆలోచన, సృజనాత్మకత పెంపొందించే ప్రశ్నలు., రోబోటిక్స్, ఐటీ వంటి ఆధునిక అంశాల పరిచయం. నవోదయ, గురుకులం, సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు ఉపయోగపడే నమూనా ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ ప్రాక్టీస్. గత నెల జూలై 29న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఉద్దీపకం3 వర్క్‌బుక్ ఆవిష్కరణ జరిగిందని, త్వరలో అన్ని గిరిజన సంక్షేమ పాఠశాలలకు పంపిణీ చేయనున్నట్లు ఐటిడిఏ పీఓ బి. రాహుల్ తెలిపారు. విద్యను పాఠ్య పుస్తకాలకే పరిమితం చేయకుండా పోటీ ప్రపంచానికి అనుగుణంగా తీర్చిదిద్దే ఈ వినూత్న కార్యక్రమం గిరిజన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# కల్పనా చౌదరి సేవలు అభినందనీయం : మేయర్ మూడ్ గణేష్



## విద్యార్థులకు చేయూతగా జిల్లా గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాల విరాళం

## కొల్లి ఫౌండేషన్ నుంచి రూ.7 వేల విలువైన పుస్తకాల అందజేత



**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయానికి కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 7,000 విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను ఆదివారం విరాళంగా అందజేశారు. గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి ఆర్థిక సహకారంతో, జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్ గ్రంథాలయానికి పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం గ్రంథాలయ అభివృద్ధికి చైర్మన్ పసుపులేటి వీరబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. అలాగే నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం తోడ్పడుతూ సమాజ సేవలో ముందుంటున్న కల్పనా చౌదరి సేవలను అభినందించారు. ఈ పుస్తకాలు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్2 గ్రంథపాలకురాలు శ్రీమతి లలిత కుమారి, గ్రంథాలయ సిబ్బంది జి. మణి, మృదుల, విద్యార్థినీవిద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక : మాజీ కౌన్సిలర్ బండారి



**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**
ఆషాఢ మాస బోనాల సందర్భంగా శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకుడు బండారి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# జైల్ భరో విజయవంతం చేయండి

## - జిల్లా నాయకులు చిరంజీవి



**అశ్వారావుపేట ఆగస్టు 2 (తెలంగాణ వాణి)**
సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏ డబ్ల్యుయూ సంయుక్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధా నాలకు వ్యతిరేకంగా ఈ నెల 10 వ తేదీన తలపెట్టిన జైల్ భరో ను విజయవంతం చేయా లని ఏఐఏడబ్ల్యుయూ జిల్లా నాయకులు బి. చిరంజీవి ఆయా సంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు ఆదివారం మండలంలోని పండువారిగూ డెంలో మొడియం నాగేశ్వరరా వు అధ్యక్షతన గ్రామ శాఖ స ర్వసభ్యసమావేశంసీసం రాము గృహంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి మాట్లాడు తూ వీబీజీ రామ్ జీ పేరుతో నూతనంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకంతో గ్రామీణ కూలీలకు అపార నష్టం వాటిల్లుతుందని వాపోయారు. అనంతరం జైల్ భరో ప్రచార కరపత్రాలును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గోవిందు, తిరుపత మ్మసీసంమునెమ్మలుపాల్గొన్నారు.

# ముత్యాలంపాడులో బైక్ ప్రమాదం.. మహిళకు తీవ్ర గాయాలు

**టేకులపల్లి:తెలంగాణవాణి,ఆగస్టు2**



టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. రాంపురం తండాకు చెందిన ధర్మావత్ జానకి (భర్త: సర్వం) సుజా తనగర్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, ముత్యాలంపాడు గ్రామం లోని స్పీడ్ బ్రేకర్ వద్ద బైక్ వెనుక కూర్చున్న జానకి అదుపుతప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో ఆమె తల వెనుక భాగానికి తీవ్ర గాయమైంది. సమా చారం అందుకున్న 108 అత్యవసర అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని బాధితురాలికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం టేకులపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ సహాయక చర్యల్లో 108 ఈఎంటీ రాధా,పైలెట్ వెంకట రామారావు పాల్గొన్నారు. స్థానికులు 108 సిబ్బంది వేగంగా స్పందించిన తీరును అభినందించారు.

# స్టేషన్ తడికలపూడిలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**టేకులపల్లి,తెలంగాణవాణి,ఆగస్టు2**
టేకులపల్లి మండలం తావుర్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని స్టేషన్ తడికలపూడి గ్రామంలో అమ్మవారి బోనాల పండుగ వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో,వైభవంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా గ్రామ సుభిక్షం కోసం,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ముత్తైదువులు సాంప్రదాయబద్ధంగా బోనాలను నెత్తిన ఎత్తుకుని,మంగళవాయిద్యాలు,పోతురాజుల విన్యాసాలు మరియు శివసత్తుల పూనకాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. గ్రామంలో ఎటు చూసినా పండుగ వాతావరణం,ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు,గ్రామపెద్దలు,యువకులు మరియు మహిళలుపెద్దసంఖ్యలో పాల్గొనిఅమ్మవారినిదర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యంకలగకుండానిర్వాహకులుప్రత్యేకఏర్పాట్లు చేశారు.



RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం । 3 । ఆగస్టు । 2026

# ఘనంగా కాపు సీతామహాలక్ష్మి జన్మదిన వేడుకలు





**కొత్తగూడెం (తెలంగాణ వాణి):**
బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతామహాలక్ష్మి జన్మదిన వేడుకలను ఆదివారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సీతామహాలక్ష్మికి ఆయన పుష్పగుచ్ఛం అందజేసిఅభినందనలుతెలియజేశారు.అంతకుముందుఆమెబంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్రను కలిశారు. ఈ సందర్భంగా సీతామహా లక్ష్మీకి ఎంపీ రవిచంద్ర మిఠాయి తినిపించి హృదయపూర్వక పుట్టినరోజు తెలిపారు, ఆశీస్సులు అందజేశారు.అలాగే, ఆమెకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్,బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు జేన్నాయికోడే జగన్మోహన్, మద్దెల భానుప్రతాప్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

# లింగాపురంలో భక్తిశ్రద్ధల మధ్య శ్రీరామ హృదయ కలశానికి ఘన స్వాగతం



**చర్ల, 2 ఆగస్టు (తెలంగాణ వాణి):**
చర్ల మండలం లింగాపురం గ్రామంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసనాలతో నిర్వహిస్తున్న శ్రీరామ హృదయ కలశ యాత్ర భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. చర్ల బస్టాండ్ సమీపంలోని ఏడు ద్వారాలు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ప్రారంభమైన కలశాన్ని శ్రీ కోదండ రామాలయానికి గ్రామ పెద్దలు, భక్తులు మేళతాళాలు, భజన బృందాల నడుమ ఊరేగింపుగా తీసుకువెళ్లారు. దారిపొడవునా భక్తులు బిందెలతో నీటి ధారలు పోస్తూ జై శ్రీరామ్ నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఆలయానికి చేరుకున్న అనంతరం వందలాది మంది భక్తులు కలశంలో గుప్పెడు బియ్యం సమర్పించి నమస్కరించారు. ఈ సందర్భంగా చర్ల వికాస్ తరంగిణి పురుషోత్తం శ్రీరామ హృదయ కలశ విశిష్టతను వివరించారు. అనంతరం భగవద్గీత సప్తాహ కమిటీ ఆధ్వర్యంలో భగవద్గీత, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా పారాయణాలు నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద రెడ్డి విద్యార్థులకు ఉచిత పోలీస్ కోచింగ్



## హైదరాబాద్‌లో ఉచిత శిక్షణ, హాస్టల్ సదుపాయం : బుట్టెంగారి మాధవరెడ్డి

## రెడ్డి జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**కొత్తగూడెం ఆగస్టు 2 (తెలంగాణ వాణి)**
ఆర్థికంగా వెనుకబడిన పేద రెడ్డి విద్యార్థులకు అండగా నిలిచేందుకు రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఉచితంగా పోలీస్ కోచింగ్ నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రెడ్డి జాగృతి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అర్హులైన రెడ్డి అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉచిత హాస్టల్, భోజన సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థీ పోటీ పరీక్షల శిక్షణకు దూరం కాకూడదనే సత్సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. పోటీ పరీక్షలలో ఉద్యోగాల సాధనే లక్ష్యంగా ఉన్న పేద రెడ్డి విద్యార్థులు రెడ్డి జాగృతి ప్రతినిధులను సంప్రదించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం రెడ్డి జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు గా ముప్పని సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొండా రెడ్డి, కోశాధికారి గా దుగ్గెంపూడి భాస్కర్‌రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి వ్యవస్థాపక సభ్యుడు నిరుడు దయాకర్‌రెడ్డి నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించారు. రెడ్డి జాగృతి సంస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఈ సందర్భంగా నూతన కమిటీకి దిశా నిర్దేశం చేశారు. అన్నపురెడ్డి బాలిరెడ్డి, శ్రీనివాస రెడ్డి, రమణా రెడ్డి, సుబ్బారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, కార్పొరేటర్ సుగుణారెడ్డి, గురవారెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బలమైన భవిష్యత్తుకు తల్లిపాలే పునాది

## -ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలి

## -పంచాయతీరాజ్ మంత్రి సీతక్క

**ములుగు,ఆగస్టు2(తెలంగాణ వాణి):**
ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపే తల్లిపాలు అందించాలని తెలిపారు. తల్లిపాలు శిశువుకు సురక్షితమైనవి, స్వచ్ఛమైనవి, పోషక విలువలు కలిగినవని, శిశువు ఆరోగ్యవంతంగా ఎదగడానికి తల్లిపాలే బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం తల్లిపాలు ఎంతో అవసరమని, కనీసం ఆరు నెలల నుంచి ఒక సంవత్సరం వరకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లిపాలు అందించడం ప్రతి బిడ్డ హక్కు అని, ప్రతి తల్లి తన మాతృత్వ బాధ్యతను గుర్తించి పిల్లలకు తల్లిపాలు అందించాలని కోరారు.తల్లులు తీసుకునే పోషకాహారం ద్వారానే స్వచ్ఛమైన పాలు బిడ్డలకు అందుతాయని,



దీంతో పిల్లలు ఆరోగ్యంగా, దృఢంగా ఎదుగుతారని తెలిపారు. బలమైన బాల్యానికి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తల్లులను ప్రోత్సహించి, ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. తల్లులందరికీ ప్రపంచ తల్లి పాల వారోత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు.

# కరీంనగర్ జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ మెంబర్‌గా డాక్టర్ నీలం సంపత్



**కరీంనగర్:ఆగస్టు 02 (తెలంగాణ వాణి)**
గత ఇరవై సంవత్సరాలుగా రాష్టంలోని వివిధ విద్యా సంస్థల్లో, పారిశ్రామిక సంస్థల్లో, విద్యార్థులకు అన్ని రకాల వాహనాల డ్రైవర్లకు, ప్రయాణీకులకు, పాదచారులకు, అన్ని రకాల రోడ్డు యూజర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్న రోడ్డు భద్రత కార్యకర్త, సామాజిక కార్యకర్త, విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నీలం సంపత్ ను కరీంనగర్ జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్‌గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా తనపై విశ్వాసంతో ఈ అవకాశాన్నిచ్చిన గౌరవ జిల్లా కలెక్టర్ కు రోడ్ సేఫ్టీ స్టేక్ హోల్డర్లయిన పోలీసుశాఖ, రహదారులు, భవనాల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ లతో పాటు టి.జి.యస్. ఆర్.టి.సి శాఖలకు కృతజ్ఞతలను తెలియజేస్తూ కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో పనిచేస్తూ వివిధ వాహనాల డ్రైవర్లతో పాటు అన్ని రకాల రోడ్ యూజర్లకు భద్రతతో కూడిన ప్రయాణాలను అందించడానికి కృషి చేస్తానని ఆయన తెలియజేసారు.

# కాళికామాత ఆలయంలో దైద మరియు విద్యాసాగర్ ప్రత్యేక పూజలు



**నకిరేకల్ : ఆగస్టు 2 (తెలంగాణ వాణి)**
నకిరేకల్ పట్టణంలోని స్వయంభు కాళికామాత 14వ ఆషాడ బో నాల పండుగ ఆదివారం ఘనంగా జరిగింది. బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మరియు తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి శాసన మండలి చైర్మన్ నేతి విద్యాసాగర్ కాళికామాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి రవీందర్ రెడ్డి, జటంగి వెంకట నర్సయ్య , కోట పుల్లయ్య , ఆరూరి వెంకటేశ్వర్లు , సకినాల రవికుమార్ , ఆకుల నాగయ్య , సైదులు మరియు నాయకులు తదితరులు కాళికామాత అమ్మవారిని దర్శించుకునిప్రత్యేకపూజలు నిర్వహించారు.